

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,24 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## కోనసీమకు జలసిరి

- రూ.1650 కోట్లతో మెగా ప్రాజెక్ట్
- వసంతవాడలో 19 ఎకరాలు స్థలం పరిశీలించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోస్తా తీరప్రాంతం సెంట్రల్ డెల్టా ప్రాంతానికి శుద్ధి చేసిన మంచినీటి సరఫరాకోసం 1650కోట్ల రూపాయలతో మెగా జలశుద్ధి ప్రాజెక్టుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఆత్రేయపురం మండల పరిధిలోని వసంతవాడ గ్రామంలో 19 ఎకరాల స్థలాన్ని గుర్తించగా మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రతిపాదిత స్థలాన్ని ప్రాథమిక పరిశీలన చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శుద్ధి చేసిన ఆరోగ్యకర మంచినీటి సరఫరా చేసేందుకుగాను జలజీవన్ మిషన్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ అండ్ వర్క్‌కు సంబంధించి ప్రతిపాదనకు ఆమోదం లభించింది.గత కొంతకాలంగా ఆత్రేయపురం మండలంలో ప్రాజెక్టు నిర్మాణానికి అనువైన స్థలము లభించకపోవడంతో ప్రాజెక్టు ముందుకు సాగడం లేదు.ఈనేపథ్యంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు ప్రత్యేక దృష్టి సారించి వసంతవాడ గ్రామంలో ఒక ప్రాంతంలో 10ఎకరాలు మరొక ప్రాంతంలో 9ఎకరాలు స్థలాన్ని గుర్తించి స్థానిక అధికారుల ద్వారా ఉన్నతాధికారులకు నివేదించారు. ప్రాజెక్ట్ నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్వీ కృష్ణారెడ్డి, ఆర్డీవో పి.శ్రీకర్,

- తరువాయి 2లో..

## ప్రైవేటు విద్యాసంస్థలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ..

- దసరా సెలవులులో ప్రైవేటు పాఠశాలల నిర్వహణను అడ్డుకోవాలి
- ఫీజులు ఫుల్లు..సౌకర్యాలు..ఆట స్థలాలు నిల్లు
- పిల్లల్లో చర్మ వ్యాధులకు కారణభూతం ప్రైవేట్ విద్యాసంస్థలు
- శాసనమండలిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

**పెరవలి,మేజర్‌న్యూస్ :** ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ప్రభుత్వ పాఠశాలలో దసరా పండుగ సెలవులు ఈనెల 22నుంచి ప్రారంభం అవ్వగా ప్రైవేటు పాఠశాలలో దసరా సెలవుల్లో కూడాపాఠశాలలను తెరిచివిద్యార్థులనుఆత్మనున్యతభావంలోకి నడుతున్నారని పిల్లల్లో చర్మవ్యాధులకు కారణభూతం ప్రైవేట్ విద్యాసంస్థలే అని ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ధ్వజమెత్తారు.సెప్టెంబర్ 22వ తేదీ సోమవారం ఆంధ్రప్రదేశ్‌శాసనమండలిలో ప్రైవేట్ రంగంలోని పాఠశాలలు అధికఫీజులు వసూలు చేస్తూ పిల్లలకు కనీససదుపాయాలు కలుగజేయడంలేదనిశాసనమండలి దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేట్ పాఠశాలల్లో టాయిలెట్స్ మెయింటినెన్స్ అధ్వానంగాఉండటంమూలంగాపిల్లలు మలమూత్రలను కూడా కంట్రోల్ చేసుకుని అనారోగ్యాలకు పాలవుతున్నారని ప్రతి స్కూల్లో ఒక కౌన్సిలర్ బోర్డుకి



మాత్రమే పరిమితంఅవుతున్నారనిఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. స్కూలు యుని ఫారాలు పాలిస్టర్ డ్రెస్సులు వాడుతున్నారని కలర్ వేసిన పాలిస్టర్ డ్రెస్సెస్‌లు పిల్లలువాడితే లాంగ్‌రన్‌లో అనేక చర్మ వ్యాధులకు గురిఅవుతారని వర్ధమానదేశాల్లో పాలిస్టర్ డ్రెస్‌లను బ్యాన్ చేశారని

- తరువాయి 2లో..

## వెంకటేశ్వర్లు కుటుంబానికి అండగా మంత్రి కందుల దుర్గేష్

-విజయవాడలో 4.5 లక్షల విలువైన ఎల్‌ఓసి పత్రాన్ని కుటుంబానికి అందజేత

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం సింగవరం గ్రామానికి చెందిన సొంతెన వెంకటేశ్వర్లు అనారోగ్యంతో వైద్యచికిత్స పొందుతున్న సందర్భంలో,వారి కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి కందులదుర్గేష్, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.4,50,000/-మంజూరు చేయించడం జరిగింది.మంగళవారంఉదయం విజయవాడ మంత్రిక్యాంప్ కార్యాలయంలో, రాష్ట్రపర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖమంత్రి దుర్గేష్ స్వయంగా ఎల్‌ఓసి పత్రాన్ని వెంకటేశ్వర్లుకి, కుటుంబ సభ్యులకు

- తరువాయి 2లో..



## సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకే సాధ్యం

- వృత్తి విలువలే ప్రామాణికంగా గురువులు
- పదవీ విరమణ సభలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్





**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** తమ విద్యా బోధనల ద్వారా సమాజాన్ని మార్చగలిగే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. స్థానిక ఎన్.వి.ఆర్‌ఫంక్షన్‌హాల్లో రత్నంపేట హైస్కూల్ఇన్చార్జి హెచ్ఎం ఎన్ఎస్ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఇరువురు ఉపాధ్యాయులు పదవి విరమణ అభినందన సత్కారసభకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిఅతిపవిత్రమైనదని, దేశానికి ఉత్తమ తరాన్ని అందించే శక్తి ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని అన్నారు. మూడున్నర దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలుఅందించి, ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకం చేసి పదవి విరమణ పొందిన విత్తనాల సుబ్బారావు (గెజిటెడ్ హెడ్మాస్టర్) కాదా శ్రీరాములు (ఎస్.ఎస్.)సేవలు ఆదర్శనీయమని ప్రసంసించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్.కె.పి.పి. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్, ఎంఈఓ-2 వాసంశెట్టి నాగేశ్వరి, గరికపాటి సూర్యనారాయణ తదితరులు మాట్లాడుతూ విద్యా రంగానికి విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఆనందకరమన్నారు. విద్యార్థులకు విలువలుతో

- తరువాయి 2లో..

## అమ్మ లేకపోతే ఈ సృష్టే లేదు

- శ్రీ పరిపూర్ణానంద స్వామి
- రెండో రోజు ఘనంగా మహాశక్తి యాగం
- భారీగా తరలివచ్చిన మహిళా భక్తులు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మన కన్న తల్లి అమ్మ అనేది లేకపోతే మనం ఎలా లేమో ఆ అమ్మ లేకపోతే ఈ సృష్టే లేదు. హరిహర బ్రహ్మాదులు అయినా సరే అమ్మ అనుగ్రహం లేనిదే ఏది లేదు కాబట్టి అమ్మని అలాగే లోపల స్థిరపరచుకొని కుంకుమార్చనలో పాల్గొనాలనిశ్రీ పరిపూర్ణా నందస్వామి అన్నారు. కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న "మహాశక్తి యాగం" కార్యక్రమం మంగళవారం ఎంతో ఘనంగా జరిగాయి. రెండో రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ హరిద్రా దేవిగా అలంకరిం చారు.అర్గళా స్తోత్ర, ఐశ్వర్యాంబికా హెూమంలను వేదపండితులు మంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. రెండోరోజు అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కుంకుమ ఆరాధన సుమారు రెండుగంటలపాటు జరిగింది. ఈ సందర్భంగా శ్రీ పరిపూర్ణానందస్వామివారు మాట్లాడుతూ మహాశక్తి యాగంలో భాగంగా 100కోట్ల కుంకుమార్చన కార్యక్రమం ఎక్కడా జరగలేదన్నారు. ఇంతలా భారీసంఖ్యలో కూర్చుని కుంకుమార్చన చేసిన దాఖలాలులేవని

- తరువాయి 2లో..

# అమ్మ లేకపోతే ఈ సృష్టే లేదు

మొదటిపేజి తరువాయి

స్వామి అన్నారు. నిన్న అమ్మవారికి లక్ష అంకురార్చన చేసాం.అంటే నవధాన్యాల్ని కూడా మొలకెత్తించి ఆఅంకురాలతోటి అమ్మవారికి అర్చన చేసాం అన్నారు. సూర్యుడు, చంద్రుడు లేకపోతే మనం తినే ఆహారం మొలవదు కాబట్టి మొదటి తల్లి తండ్రి వాళ్ళు అన్నారు. తరువాత తల్లి తండ్రి ఆవు, ఎద్దు. ఆ ఆవు యొక్క ఎరువు పడకపోతే సారం లేదు.ఎద్దు దున్నకపోతే భూమిని దున్నకపోతే పంట పండదు. కాబట్టి రెండవ తల్లి తండ్రి గోమాత, వృషభము అన్నారు.ఆ తర్వాత మనకు తల్లి తండ్రిగా దొరికేది మన రైతు ఆయన పండించి తయారు చేసి మనకు పంపిస్తాడు అని అన్నారు.తిథులన్నిటిలో కల్లా అష్టమి చాలా ప్రభావం. చాలా ప్రమాదం అందుకనే ఆ ప్రమాదాలుతప్పాలన్నా ఆతీవ్రమైన ప్రభావాలు, పరిణామాలు మన మీద ఉండకుండా ఉండాలన్నా ఆ తిథినాడు అమ్మవారిని మనంఆరాధిస్తాం అన్నారు. అందుకే అమ్మవారు ఏం చేసింది అంటే అది ప్రభావవంతమైనది ప్రమాదకరమైన తిథి కాబట్టి ఆ అష్టమి చంద్రుని ఆవిడ నెత్తి మీద పెట్టుకుంది అని తెలిపారు. అష్టమీ చంద్ర విభ్రాజ దళికస్థల శోభిత మనకు ఆవిడ ఒక సంకేతం ఇస్తుందన్నారు. అష్టమి చంద్రుడు అష్టమి తిథి నాడు మనందరం అమ్మవారిని గట్టిగా ఆరాధన చేయాలి అని స్వామి పిలుపునిచ్చారు. అందుకనే ప్రతి అష్టమి తిథికి అమ్మవారికి శ్రీపీఠంలో బగళాముఖి హెూమం, వారాహి అమ్మవారికి ప్రత్యంగిరా హెూమం కానీ చండీ హెూమం కానీ ప్రధానంగా శ్రీపీఠంలో జరుపుతున్నామన్నారు. కాబట్టి ప్రతి అష్టమి నాడు అందరూ శ్రీ పీఠానికి విచ్చేసి ఆ హెూమాన్ని దర్శించుకొని వెళ్లాలని కోరారు.

ప్రముఖ కవి, సినీ,గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మహాశక్తి యాగం జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఉద్దేశించి స్వామి మాట్లాడుతూ శ్రీ పీఠంలో జరుగుతున్న మహాశక్తి యాగం కార్యక్రమానికి గత రెండేళ్లుగా ఆయన ఇక్కడకు వస్తున్నారన్నారు. శతకోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని చూసి ప్రభావితమై 'లలిత' అనే పేరుతో ఒక సినిమాను తీయబోతున్నారని తెలిపారు. కథ అంతా జొన్నవిత్తుల రాస్తున్నారన్నారు. ఒక అద్భుతమైన కథ తయారు చేసి దాని యొక్క పాటలు తయారు చేశారన్నారు. మొన్న ఆ మధ్య ఒక పాటని విడుదల చేశారు. ఇప్పుడు లలితా సహస్రం మీద ఒక పాట రాశారు. ఇప్పటిదాకా చరిత్రలో ఎవరూ రాయలేని లలితా సహస్రం పాట అది.ఈ పాటని బుధవారం ఇక్కడే ఆవిష్కరించనున్నాం అని తెలిపారు.నెల 29వ తేదీన శ్రీ పీఠంలో విద్యార్థినీ, విద్యార్థులతో సామూహిక వరలక్ష్మీ పూజను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ పీఠం ప్రాంగణంలో 24వేల మంది విద్యార్థులతో మనకి త్రికోటి మహాసరస్వతి పూజా కార్యక్రమం జరుగనుంది.మహా సరస్వతి పూజ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఉంటుంది. మహాసరస్వతి పూజ రిజిస్ట్రేషన్‌కి అవసరమైన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకుని గానీ, లేదా శ్రీ పీఠం నెంబర్లకి మహా సరస్వతి పూజ అని మెసేజ్ చేస్తే దానికి అవసరమైన లింక్ పంపిస్తారు. అలా రిజిస్ట్రేషన్ చేసుకుని రావాలి. సామాగ్రి ఏమి తీసుకొని రావసరం లేదు. అన్ని ఇక్కడే ఇస్తారు. పూజ చేపిస్తారు. ప్రసాదం పెట్టి పంపిస్తారు. ఉదయం 6.30 గంటలకు ఈ ప్రాంగణానికి చేరుకోవాలని నిర్వాహకులు మీడియా ద్వారా తెలిపారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాలలో 'మిస్ ఆదిత్య' పోటీలు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఆర్క్ ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు మార్క్స్‌షీల్డ్ మీడియా పార్టనర్ ఆధ్వర్యంలో "మిస్ ఆదిత్య" పోటీలు నిర్వహించడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడుగారు మాట్లాడుతూ అందాల పోటి అంటే అందమే కాదని, అందం, ఆదర్శం, ఆత్మ విశ్వాసం, అభినయం, ఆకర్షణ, వ్యక్తిత్వం, అన్ని కలిస్తేనే అందానికి అర్థం అని అన్నారు. పోటీలలో విజేతలగా నిలిచినవారిని అభినందించారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఇలాంటి పోటీల వల్ల విద్యార్థినీలు తమ ప్రత్యేకతను నిరుపించుకోవాడానికి, తమలోని అంతర్లీనంగా ఉన్నటువంటి వివిధ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది చక్కటి ఆవకాశం అని తెలిపారు. అందాల పోటీలు పైకి కనిపించే ఆందాన్ని మాత్రమే పరిగనలోకి తీసుకోకుండా, వారికి గల వివిధ నైపుణ్యాలు వారి యొక్క ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యక్తిత్వం సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయి అని తెలిపారు. ఈ పోటీలు, తమ ఆదిత్యకు చెందిన మూడు క్యాంపస్‌ల వారికి నిర్వహించగా, వారిలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు మిస్ ఆదిత్యతో పాటు మిగిలిన నాలుగు స్థానాలు కైవసం చేసుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు.వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే రాణించడమే కాకుండా, ఇతర నైపుణ్యాలను కూడా నిరూపించుకోవడానికి ఆదిత్య ఇచ్చిన చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థినులను అభినందించడమే కాకుండా, తమ కళాశాల విద్యార్థినులు మొదటి నుండి ఐదు స్థానాలు పొందడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో మిస్ ఆదిత్యగా సి.హెచ్.నిర్విితి, రెండవ బహుమతి కె.శిరీష, మూడవ బహుమతి హిమజ, నాల్గవ బహుమతి ఎమ్.గా యత్రి, ఐదవ బహుమతి జి.లీలా వర్షిణిలు కైవసం చేసుకున్నారు. విజేతలను కార్యక్రమ నిర్వాహకులు బి.అనిల్ కుమార్, సోనీ, జడ్జిలు, కె.అలేఖ్య శ్రీకర్, కె.మౌనిక రేవంత్ అభినందించారు. కళాశాల కార్యక్రమ నిర్వాహకులు సిహెచ్.దివ్య భారతి, షేక్ మరియమ్ రిజ్వానా విజేతలను అభినందించారు. అనేకమంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఇండియా హాకథాన్-2025 అంతర్గత మూల్యాంకన కార్యక్రమం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** యుసిఇకె జెఎన్‌టియుకెలో స్మార్ట్ ఇండియా హాకథాన్–2025 యొక్క అంతర్గత మూల్యాంకన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డా. ఎన్.మోహన్ రావు, ప్రిన్సిపాల్, యూసీఈకే ప్రారంభించారు.డా.కరుణఅరవ, హెడ్, కెరీయర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ సమన్వయించారు. స్మార్ట్ ఇండియా హాకథాన్ (ఎస్.ఐ.హెచ్.) అనేది దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ నిర్వహించే కార్యక్రమం, ఇది విద్యార్థులను నిజజీవిత సమస్యలను పరిష్కరించ డానికి ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమం ఆవిష్కరణలు మరియు ప్రయోగాత్మక సమస్యల పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ప్రారంభించబడింది. ఎస్.ఐ.హెచ్. విద్యార్థులకు సృజనాత్మక పరిష్కారాలను రూపొందించి, ప్రదర్శించే చురుకైన వేదికని అందిస్తుంది.కార్యక్రమంలో కృష్ణ రెడ్డి కొవ్వూరి, మేనేజింగ్ డైరెక్టర్ & సీ.ఇ.ఓ, క్రిఫీ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు, డా. ఎల్. సుమలత, ప్రొఫెసర్ ఆఫ్ సి.ఎస్.ఇ., డా. టి. లక్ష్మణ్ కిషోర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్‌లు జ్యూరీ సభ్యులుగా వ్యవహరిచారు.ఈ కార్యక్రమంలో మొత్తం 34 బృందాలు పాల్గొన్నారు, ప్రతి బృందంలో 6 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతి బృందంలో కనీసం ఒక మహిళా విద్యార్థి ఉండే విధంగా ఏర్పాటు చేయబడింది. ఈ విధానం లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది మరియు మహిళల సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. షార్ట్‌లిస్టు అయిన బృందాలు తర్వాత జరగనున్న జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హాకథాన్ (ఎ×ఎ–2025) లో యుసిఇకె తరఫున పాల్గొననున్నారు. కార్యక్రమం విద్యార్థుల సృజనాత్మకత, ఆవిష్కరణ నైపుణ్యాలు, సమస్యల పరిష్కారం శక్తిని ప్రేరేపించింది. డా. కరుణ అరవ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం విద్యార్థుల ఇన్నోవేషన్ సామర్థ్యాలను వెలికి తీయడంలో, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి వేదికనిస్తుంది" అని పేర్కొన్నారు.

# కోనసీమకు జలసిరి

మొదటిపేజి తరువాయి

డిప్యూటీ ఇంజనీర్‌లు రవికుమార్, పద్మనాభంలు తాసిల్దార్ టి.రాజేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, స్థానిక వీఆర్వో, సర్వేయర్లు, మెగా ఇంజినీరింగ్ మౌలిక సదుపాయాల కల్పన సంస్థ గుత్తేదారు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతే కోనసీమ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటి జలాలు సరఫరా కానున్నాయి.

## ప్రైవేటు విద్యాసంస్థలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ..

మొదటిపేజి తరువాయి

ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఖచ్చితంగా కాటన్ డ్రెస్సులు వాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో తెలుగు పండుగల సెలవు రోజులు ప్రభుత్వ పాఠశాలల నియమాల ప్రకారం ఇవ్వవలసి ఉన్నది. కానీ అనేక పాఠశాలలో తక్కువ రోజులుసెలవులు ప్రకటించడం మూలంగా స్కూలు విద్యార్థులు ఆత్మ నూన్యతాభావనలోకి జారుకుంటు న్నారని ఆయనసభదృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యం గా రాబోయే దసరా సెలవులు ప్రభుత్వ పాఠశాలలో 22వ తేదీ నుండి ఇస్తుంటే కొన్ని ప్రైవేటు స్కూలు పాఠశాలలో 26 తర్వాత ప్రకటిస్తున్నాయని అన్నారు.పండగలలో స్నేహితులు, బంధువులతో, కలిసిమెలిసి ఆడుకుంటే పిల్లల మనోవికాసం వికసిస్తుంది అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రైవేట్ కాన్వెంట్ స్కూల్స్ ప్రభుత్వ పాఠశాల వలే సెలవు దినాలను అనుసరించేలా చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్స్ ఇన్స్పెక్షన్కు తరచు వెళ్లి కనీస వసతులు సక్రమంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సభలో ప్రభుత్వాన్ని కోరారు.

## వెంకటేశ్వర్లు కుటుంబానికి అండగా మంత్రి కందుల దుర్గేష్

మొదటిపేజి తరువాయి

అండజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యవంతులుగా కావాలని మంత్రి కందుల దుర్గేష్ మనస్ఫూర్తిగా ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి కందుల దుర్గేష్‌కి కృతజ్ఞతలు తెలియచేశారు.

## సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకే సాధ్యం

మొదటిపేజి తరువాయి

కూడిన విద్యను నేర్పించి, ఈ దేశ భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుల సేవలు గర్వనీయం అన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన ఇరువురు ఉపాధ్యాయులను పూలమాలలు, దుస్సాలువాలతో సత్కరించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి పంచాయతీకి లైన్ మెన్ నియమించాలి..



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి పంచాయతీకి చెందిన రెండు సచివాలయాల పరిధిలో లైన్ మెన్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామ సర్పంచ్ రమణి, ఏపిఐఐసీ డైరెక్టర్ పెద్దిరాజు పేర్కొన్నారు.. రాజవొమ్మంగిలో ఎక్కడైనా వీధి దీపాలు పోయిన లైట్లు ఉన్నప్పటికి మరమ్మతులు చేసే టెక్నీషియన్ పక్కన లేక ప్రజలకి ఏమి చెప్పలేక ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఈ విషయమై ఎంపీడీఓ, జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకువెళ్లామన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేట్ వ్యక్తులతో వీధి దీపాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి సచివాలయ లైన్ మెన్‌ని నియమించాలని వారు కోరారు.

# లలిత గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రెండవ రోజు అయిన మంగళవారం లలిత గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. "ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః" అని, ఆ తల్లిని ప్రార్థిస్తే సమస్త కోరికలు ఈడేరుతాయి అని, సకల మంత్రాలకు మూలమైన శక్తిగా, వేదమాతగా అలరారుతున్న శ్రీ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిస్తూ భక్తులను అనుగ్రహిస్తుంది అని, సకల దేవత మంత్రాలకు గాయత్రీ మంత్రంతో అనుబంధం ఉంటుంది అని,అందుకే సమస్త దేవత మంత్రాలకు చివర గాయత్రీ చేర్చి, రుద్ర గాయత్రీ, విష్ణు గాయత్రీ, లక్ష్మీ గాయత్రీ, వినాయక గాయత్రీ అని గాయత్రీ మంత్రంతో కలిపి చెప్తారు. సకల దేవతలు నివేదించే పదార్థాలన్నీ గాయత్రీ మంత్రంతో సంప్రోక్షించిన తర్వాతే దేవతలకు నివేదిస్తారు. జ్ఞాన ప్రదాయిని అయిన గాయత్రీ మాతను పూజిస్తే జ్ఞానం, ఐశ్వర్యం లభిస్తాయి. మంగళవారం రోజు అమ్మవారిని నారింజ రంగు వస్త్రంతో అలంకరించాలి. కనకాంబరాలతో అమ్మను పూజించాలి. గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రసాదంగా కొబ్బరి అన్నంతో నివేదించాలి.

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో కనక దుర్గ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే దసరా ఉత్సవాలలో అమ్మవారు లలిత గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శమిచ్చారు. అవతారంగా భావిస్తారు. ఈమె బ్రహ్మ దేవుడి యజ్ఞ సమయంలో ఉద్భవించింది మరియు ఐదు ముఖాలతో, శంఖం, చక్రం, గద, అంకుశం వంటి ఆయుధాలతో దర్శనమిస్తుంది. సకల వేదాల స్వరూపంగా, అన్ని మంత్రాలకు మూల శక్తిగా మరియు విశ్వంలోని ప్రాణశక్తులకు రక్షకురాలిగా గాయత్రీ దేవిని పూజ చేస్తారు. అమ్మవారికి కుంకుమార్చన, కలువ పువ్వులతో, కొబ్బరి అన్నం, అల్లపు గారెలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. భక్తులు, గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకొని, తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కనక దుర్గ యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు మెగా ఆధార్ కార్డుల్లో మార్పుల శిబిరం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ప్రజలు ఆధార్ కార్డులలో తప్పులు సరిచేసుకునే విధంగా ఈనెల 24 వ తేదీ బుధవారం రంపచోడవరం మండల పరిషత్ అధికారి కార్యాలయంలో మెగా ఆధార్ కార్డు మార్పులు, చేర్పులు చేసే విధంగా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రంపచోడవరం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులు ఉన్న వాటిని సరిచేసుకునే విధంగా రంపచోడవరం మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఈనెల 24 వ తేదీ బుధవారం ఆధార్ కార్డు మార్పులు చేర్పులు మెగా మేళా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా (యుఐడిఏఐ) యూనిక్ ఐడెంటిఫికేషన్ అధారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఆధార్ కార్డులో పేరు, తల్లిదండ్రుల పేరు, భార్య/భర్త పేరు, జనన తేదీ, లింగం వంటి డెమోగ్రాఫిక్ వివరాలు గరిష్టంగా రెండు సార్లు మాత్రమే సవరించుకోవచ్చునని తెలిపారు.

అయితే అనేకమంది ఆధార్ కార్డుదారులు ఈ లిమిట్‌ను దాటిన కారణంగా మళ్లీ సవరణలు చేయించుకోవలసిన పరిస్థితులు ఏర్పడినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ఆధార్ గ్రీవెన్స్ శిబిరం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా రంపచోడవరం మండలం ప్రజలు ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులు ప్రత్యేక ఆధార్ క్యాంపు సద్వినియోపర్చుకోవాలని ఆయన అన్నారు. 24వ తేదీ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ప్రత్యేక శిబిరం పనిచేస్తుందన్నారు. ప్రత్యేక ఆధార్ శిబిరానికి కరెంటు, నెట్వర్కు, వచ్చిన ప్రజలకు త్రాగునీరు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు.



# గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

**అమలాపురం, మేజర్ న్యూస్ :** దసరా మహెూత్సవాల సందర్భంగా అమలాపురం మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు మంగళవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు లలితా పారాయణం రాత్రి 6 గంటలకు రాజమండ్రి నుంచి వచ్చిన ధూళిపాల మహదేవ మణి వారిచే శ్రీ లలిత, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిల వైభవంపై ప్రవచనం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో 2డి ఎకో సేవలు ప్రారంభం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 2డి ఎకో గుండె వైద్య పరీక్షలు మంగళవారం నుండి తిరిగి ప్రారంభమయ్యాయి.

గత కొంత కాలంగా ఆగిపోయిన కార్డియాలజీ సేవలు ఇప్పుడు ఇన్ సోర్సింగ్ విధానంలో జరిగే విధంగా ఈ పరీక్షలు సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి చొరవతో 2డి ఎకో సేవలు ప్రారంభమయ్యాయని డా. ఎన్టీఆర్ వైద్య సేవల సమన్వయ అధికారి డా. వర ప్రసాద్ తెలియచేశారు. ఒక్క రోజునే 30 మందికి 2డి ఎకో పరీక్షలు చేయడం జరిగిందని తెలియచేశారు.

# ఎం.ఎస్.ఎన్. క్యాంపస్, కాకినాడలో పీజీ అడ్మిషన్లు ప్రారంభం




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. మొత్తం వివిధ పీజీ విభాగాలలో ఒక్కొక్క విభాగానికి గాను 33 సీట్లు భర్తీ చేయనున్నారు. ఈ సందర్భంగా క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతిశ్రీ మాట్లాడుతూ "ఆధునిక తరహా క్లాస్‌రూములు, పురుషుల మరియు మహిళల హాస్టల్ వసతి, కంప్యూటర్ లాబ్స్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్స్, విశాలమైన లైబ్రరీ, హాస్టల్, క్రీడా వసతులతో కూడిన సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు క్యాంపస్ సిద్ధంగా ఉంది అలాగే గవర్నమెంట్ వారు అందించే అన్నిరకాల ప్రోత్సాహకాలు అక్కు ఎం ఎస్ ఎన్ క్యాంపస్ లో చదివే విద్యార్థులకు అందుతాయి" అని తెలిపారు. ఎంఏ (ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఇంగ్లీష్, ఎంఎస్సీ మ్యాథ్స్ విభాగాలలో పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి అని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు అడ్మిషన్స్ ఇంచార్జ్ కరీం 9701827564 లేదా నేరుగా అచ్చంపేట జంక్షన్‌లో గల అక్కు ఎం.ఎస్.ఎన్. క్యాంపస్‌లో సంప్రదించవలసినదిగా కోరారు.

# రోడ్లు నిర్మించాలని ఐటీడీఏలో నిరసన



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** మారుమూల గిరిజన గ్రామాల మధ్య రోడ్లు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ డిమాండ్ చేసారు. వై.రామవరం మండలం గాలిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పులుసుమామిడి నుండి మునగలపూడి వరకు, అలాగే బూరుగుపాలెం నుండి చందుర్తి వరకు రోడ్లు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో నిరసన చేసారు. అనంతరం ఐటీడీఏ పీవోకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం ఏడు మండలాల పరిధిలో చాలా గిరిజన గ్రామాల్లో నేటికీ రోడ్లు లేక ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వర్షాకాలం వస్తే విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి వెళ్లలేక చదువు మానేస్తున్నారన్నారు. అనారోగ్యం పాలైన వారు ఆసుపత్రికి వెళ్లలేని స్థితిలో ఉన్నారని కుమార్ అన్నారు. ఐటిడిఏ పిఓ సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని, పరిస్థితులపై అవగాహన వస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని కుమార్ అన్నారు. గ్రీవెన్స్ లో గత రెండు సంవత్సరాల నుండి ప్రజలు అర్జీలు పెట్టడమే తప్ప ఒక్క సమస్య పరిష్కారమైన దాఖలాలు లేవని కుమార్ అన్నారు.

పులుసుమామిడి నుండి మునగనపూడి వరకు, బూరుగుపాలెం నుండి చందుర్తి వరకు రోడ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణం జరిగేవరకు ఆందోళన చేపడుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గోము దుర్గ, అడ్డతీగల మండల కార్యదర్శి తమదాల కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, 6 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఎన్నికల సంస్కరణలు అమలు చేయాలి

- సామాజిక సమాలోచన వేదిక తీర్మానం
- ఎన్నికల కమీషన్‌కు పౌర సంఘం లేఖ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మంచి ప్రభుత్వం ఏర్పడాలంటే దేశ భక్తి కలిగిన సాధారణ వ్యక్తులు సైతం పోటీ చేయగలగాలని, ఓటు హక్కు జాబితాలు సక్రమంగా ఉంటేనే ఎన్నికల ఫలితాలు సజావుగా ఉంటాయని పౌర సమావేశం అభిప్రాయం వ్యక్తం చేసింది. స్థానిక కాకినాడ జవహర్ వీధి వివేక్ భవన్ లో సామాజిక సమాలోచన వేదిక ఆధ్వర్యాన పౌర సంఘం సమావేశమయ్యింది. సంఘం అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు వేదిక అభిప్రాయాలను ఎన్నికల కమీషన్ కు పంపించారు. ఆధార్ నమోదుతో కాకుండా ఆధార్ అనుసంధానంతో ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. దేశంలో ఒకరికి ఒకచోట మాత్రమే ఓటు నమోదు ఉండాలన్నారు.ఆధార్ అనుసంధానంతోనే దొంగ ఓట్ల నివారణ డబుల్ ఓటు నమోదు నియంత్రణ సాధ్యం కాగలదన్నారు. మరణించినవారి ఓట్లు చెలామణి అవుతున్నాయన్నారు. పోలింగ్ లో దొంగ ఓటరు కార్డులు సృష్టించి బూత్ క్యాప్చర్ జరుగుతున్నదన్నారు. వీటిని అడ్డుకునేందుకు ఆధార్ లింకప్ ఉండాలన్నారు. ఇవిఎం ఎన్నికల ఫలితాలలో అభ్యంతరాలు వుంటే వి.వి.పాట్ రశీదులు లెక్కించే ప్రక్రియకు సవాల్ చేసిన పోటీ అభ్యర్థి నుండి లెక్కింపుకు అయ్యే వ్యయాన్ని నిర్ణయించి ముందుగా జమ చేయించే సంస్కరణలు అమలు కావాలన్నారు. జవాబుదారి పారదర్శకత వుండే రీతిగా ఆధార్ అనుసంధానంతో ఓటు నమోదు జాబితా ఓటుహక్కు వినియోగం అమలులోకి తీసుకురావాలన్నారు. ఇవిఎం మెషిన్‌ల నిర్వహణపై అక్రమాలు జరిగాయన్న అనుమానాలున్న నియోజకవర్గాలలో వి.వి.పాట్ స్లిప్ లు లెక్కించే చర్యలు వహించకుంటే ఎన్నికల వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. దొంగ ఓటు తొలగింపుకు రిజిస్టర్ లేఖ పంపడం వలన ఉపయోగం లేదన్నారు. దీని వలన ప్రభుత్వ ధనం కోట్ల రూపాయలలోవృథా చెందు తున్నదన్నారు. కలెక్టర్ ఆర్డీఓ ఎంఆర్వో కమీషనర్ అధ్యక్షతన ఎన్నికల కమీషన్ నిర్వహించే ఓటరు జాబితా సమావేశాలకు రాజకీయ పార్టీలతో బాటుగా ప్రజా సంఘాలు పాల్గొనే వెసులుబాటు కల్పించాలన్నారు. సమావేశంలో చింతపల్లి అజయ్ కుమార్, ఎపిజె విను, జి సత్యమూర్తి, బుద్ధరాజు సత్యనారాయణరాజు, రాముడు, మోజెస్ బాబు, పోలాబత్తుల శ్రీనివాస్, గాంధీరాజు, ఏసేబు, రిజాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ నెల 30వ తేదీన మంగళవారం ఉదయం 11గంటలకు పిఠాపురం రోడ్‌లోని మేవా ఫంక్షన్ హాలు మేడ మీద పౌర సంఘం తదుపరి సమావేశం జరుగుతుందని రమణరాజు తెలిపారు.

"కాకినాడ నగర ప్రగతికి ఎదురవుతున్న పెను సవాళ్ళు - అధిగమించాల్సిన ఆవశ్యకత" పై విస్తృత స్థాయి సమీక్షా సమావేశం జరుగుతుందని ప్రకటించారు.

# వాడపల్లి దేవస్థానం చైర్మన్ వెంకటరాజును కలిసిన టిడిపి యువత

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ని కొత్తపేట మండల టీడీపీ యువత మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేవస్థానం మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎంతోమంది నాయకులు ఈ దేవస్థాన చైర్మన్ పదవికి పోటీ పడినా, నియోజకవర్గానికి తీసుకురావడంలో అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు బొక్కా ప్రసాద్, కొత్తపేట మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి, కడలి భీమా నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ముషిని వెంకటరమణ, నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి మామిడిశెట్టి వెంకటేష్, మండల యువ శెట్టిబలిజ సెక్రటరీ దంగేటి సాయి, కుడుపూడి గణపతి, కొప్పిశెట్టి శ్రీరామ్, జోగి గనిరాజు, బొక్కా నాని, దొంగ వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.



# భారత్ పొరుగు దేశాలతో దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవాలి

- అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగరాదు
- ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ సదస్సులో వక్తలు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత్ పొరుగు దేశాలతో దౌత్య సంబంధాలను మెరుగు పరుచుకోవాలని, అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగరాదని యుటిఎఫ్ సీనియర్ నేత ఐ. ప్రసాదరావు పేర్కొన్నారు.

సోమవారం సాయంత్రం కాకినాడ యుటిఎఫ్ హోం లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో "పొరుగు దేశాల్లో పరిణామాలు - నేర్పుతున్న పాఠాలు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్. సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రసాదరావు ముఖ్య వక్తగా ప్రసంగించారు. 1991కి ముందు భారతదేశం అవలంభించిన అలీన విదేశాంగ విధానం సర్వత్రా ప్రశంసలు అందుకుందన్నారు. అదేవిధంగా మన సరిహద్దు దేశాలతో ఏర్పడిన సార్క్ (సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఆఫ్ రీజినల్ కో-ఆపరేషన్) కూటమికి భారతదేశమే నాయకత్వ పాత్ర పోషించిందన్నారు. ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్‌లో పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. అదేవిధంగా శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్, మాల్దీవులు లలో జరుగుతున్న పరిణామాలు వివరించారు. భారతదేశం అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగరాదని, దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టుకోవాలన్నారు. అలీన విదేశాంగ విధానాన్ని కొనసాగిస్తూ, సరిహద్దు దేశాలతో దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవాలన్నారు. ఇదే సమయంలో దేశంలో అంతర్గతంగా ఉన్న నిరుద్యోగం, పేదరికం, అవినీతి, సామాజిక అసమానతలు, ఆర్థిక అంతరాలు వంటి సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం పునాదిగా పాలన సాగించాలన్నారు.ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు పాల్గొన్న ఈ సదస్సులో అడ్వకేట్ కాళి, ఇబ్రహీం తదితరులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. సదస్సుకి పి.రాజుబాబు ఆహ్వానం పలుకగా జివిఎస్ వర్మ వందన సమర్పణ చేశారు.

## నేడు గోరింటలో భవాని మాలదారుల లక్ష బిల్వార్చన పూజ

- 22వ వార్షికోత్సవం పురస్కరించుకుని



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో బుధవారం సాయంత్రం నుండి ఏలా నది తీరాన వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి గుడి వద్ద అత్యంత వైభవంగా భవాని మాలదారుల ఆధ్వర్యంలో లక్షబిల్వార్చన పూజా కార్యక్రమం నిర్వహించబడునని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఈ కార్యక్రమం ప్రారంభించి 22 సంవత్సరాలు పూర్తి అయిందని, ప్రతీ సంవత్సరం దశమి నవరాత్రులు పురస్కరించుకుని వైభవంగా లక్షబిల్వార్చన పూజా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో శుభప్రదమని, కావున భవాని మాలదారులందరూ ఈ లక్షబిల్వార్చన పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. దీనిలో భాగంగా శరన్నవరాత్రులలో రెండవ రోజు ఓంశక్తి మహిళా భజన సమాజం పోతిరెడ్డి బుజ్జి బృందం భజన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని పురుషోత్త పట్నం గ్రామం సి.ఎస్.ఆర్. చర్చి ఎదురుగా వున్నా బడ్డీ షాప్‌లో అనుమతి లేని 95 అక్రమ మద్యం బాటిల్ ను ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది స్వాధీనం చేసుకోవడం జరిగింది. మండల ప్రజల ఫిర్యాదు మేరకు అక్రమ మద్యాన్ని విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ తెలిపారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

- శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవార్కి బంగారు వెండి పుష్పార్చన
- భజన కార్యక్రమాలలో పాల్గొన్న భజన కళాకారులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. మంగళవారం రెండవ రోజు శరన్నవరాత్రులు పురస్కరించుకుని, అమ్మవార్కి వేదపండితులు బంగారు వెండి పుష్పాలతో పుష్పార్చన, పార్థివ లింగేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీ సత్యశారదా మహిళా భజన సమాజం (ధర్మవరం గ్రామం, కొప్పిశెట్టి నాగబాబు), శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వీరికి దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ శాలువతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ మరియు శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు, సంఘం వ్యవస్థాపకులు ఎలిశెట్టి కామరాజు, కవిశేఖర్ నీలం శ్రీను, ఉత్సవ కమిటి సభ్యులు పిల్లా పెదకాపు, మహిళా భజన సమాజం సభ్యులు, భక్తులు, తదితరులు ఉన్నారు. అనంతరం దేవస్థాన ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించి మూగజీవాలను కాపాడుదాం

– ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో" ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు ఆడుగులు వేద్దాం – కాలుష్యాన్ని నిర్మూలిద్దాం" అనే అంశంపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్వచ్ఛోత్సవ్-2025 మరియు ఎన్ఎస్ఎస్ దినోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్కు వెళ్ళినపుడు లేదా సరుకులు కొనడానికి వెళ్ళినపుడైనా గుడ్డతో చేసిన సంచులు లేదా జనపనార సంచులు తీసుకు వెళ్ళడం వలన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించవచ్చని అన్నారు. డిస్పోజిబుల్ ప్లాస్టిక్ను వాడకూడదని, ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువులను వాడాలని అన్నారు. ఈ అంశంపై ఎన్.ఎన్.ఎస్. వాలంటీర్లు అవగాహన కలిగి వారి ఇంటిలో మరియు పరిసరాలలో అవగాహన కలిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తమ సేవా అవార్డు గ్రహీత, కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ లక్షల టన్నుల ప్లాస్టిక్ వాడుతున్నారని, కుప్పలు తెప్పలుగా పడిఉన్న ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని అన్నారు. ఒకప్పుడు కిరణా షాపులలో, పుస్తకాల షాపులలో కాగితపు కవర్లు వాడేవారని ఆ పరిస్థితులు ఇప్పుడు కనుమరుగయ్యాయని అన్నారు. భూమిలో కరగడానికి వందల సంవత్సరాలు పట్టే ఈ ప్లాస్టిక్ బారినపడి మూగజీవులు ఇబ్బంది పడుతున్నాయని కనుక మనం ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తే భవిష్యత్ తరాలు ఆనందంగా ఉంటాయని అన్నారు. లక్షల టన్నుల ప్లాస్టిక్ వినియోగిస్తున్నామని అందులో కొంత మాత్రమే రీసైకిలింగ్కు వెళు తుందని మిగతా ప్లాస్టిక్ అంతా పర్యావరణానికి హానికలిగిస్తుందని కనుక ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. ప్లాస్టిక్ నివారణ మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ పై విద్యార్థులు కళాశాల నుండి కొత్త కాకినాడ, శాంతినగర్ పలమరాజు నగర్ అయోధ్య నగర్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని, ఐ డి ఏ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా విప్పర్తి నియామకం

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుండి నియమింపబడిన వైసిపి యువ నాయకులు విప్పర్తి ఫణి కుమార్ కు పార్టీ పెద్దలు కార్యకర్తలు మిత్రులు పెద్ద ఎత్తున తమ హర్షాన్ని వ్యక్తం చేసారు. ఈ మేరకు మంగళవారం ఉదయం వేమగిరి గట్టు అంబేద్కర్ పార్కు నుండి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా రాజమండ్రి కేంద్ర కార్యాలయానికి తీసుకొని వెళ్లారు. దారి పొడుగునా నినాదాలు చేస్తూ కేరింతలు కొడుతూ తమ ఆనందాన్ని చాటుకున్నారు పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు ఫణి కుమార్ కు స్వాగతం పలికి పలికారు. పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిజమైన కార్యకర్తగా పార్టీకి విధేయుడుగా ఫణి కుమార్ ఇతోధికంగా కష్టపడి పని చేశారని ఈ విషయాన్ని గుర్తించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి స్వయంగా ఈ పదవిని కట్టబెట్టారని తెలియజేశారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను జగన్మోహన్ రెడ్డి గుర్తిస్తారని చెప్పారు ప్రస్తుతం అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేసి తిరిగి అధికారంలోనికి తీసుకురావడానికి నాయకులంతా కష్టపడి పనిచేస్తారని విశ్వాసాన్ని వ్యక్తం పరిచారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ తనకు ఈ





పదవి రావడానికి ముఖ్యకారకులుగా చెల్లుబోయిన వేణుని ప్రస్తుతించి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ పదవితో బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు నియోజకవర్గంలో తన పనిని గుర్తించినందుకు పార్టీ అధినేతకు ధన్యవాదాలు తెలియజేశారు కాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు తోపాటు అనేకమంది శ్రేయోభిలాషులు మిత్రులు ఫణికుమార్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కదం తొక్కిన గంగపుత్రులు

– కాలుష్య కారక పరిశ్రమలు మూసివేయాలి
– మత్స్య సంపద లేక ఆకలి కేకలు



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాలుష్య కారక పరిశ్రమలను తొలగించాలంటూ మత్స్యకారులు కదం తొక్కారు మత్స్య సంపద అంతరించిపోవడంతో జీవనం సాగించలేక మా ఆకలి కేకలు ఎవరికి వినిపించటం లేదంటూ మంగళవారం ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్లో ధర్నా చేపట్టారు. సముద్రంలోకి నేరుగా మలుషిత జలాలు వదిలేయడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని గత కొంతకాలంగా అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్న పట్టించుకునే దాఖలాలు లేవని వాపోయారు గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు తప్ప చర్యలు మాత్రం తీసుకో లేదని తెలిపారు మత్స్య వేట తప్ప వేరే పని చేతగాని మత్స్యకారులను ఆదుకోవాలని తెలిపారు మత్స్యకారుల సమస్యను తీర్చకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, భారీగా మత్స్యకారులు పాల్గొన్నారు.

**మత్స్యకారల పెద్దలతో కమిటీ వేసి చర్యలు తీసుకుంటాం**

మత్స్య సంపద కలుషిత జలాలతో అంతరించిపోతుందని మత్స్యకారులు చేపట్టిన ధర్నాకు అధికారులు ఆర్డిఓ మల్లిబాబు, జెసి రాహుల్ మీనా, పోలీస్ అధికారులు చర్చలు జరిపారు. కమిటీని ఏర్పాటు చేసి కలుషిత జలాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని మత్స్యకార పెద్దలకు హామీ ఇచ్చారు. అయినా మత్స్యకారులందరూ మా నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం కొనిదల పవన్ కళ్యాణ్ వచ్చి మాకు ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరలా తిరిగి బుధవారం ఉదయం 5 గంటలకు ధర్నా ప్రారంభమవుతుందని తెలిపారు.

# గంజాయి పట్టివేత

– ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**చింతూరు, మేజర్ న్యూస్ :** ఒడిశా రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్కు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని చింతూరు పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ, చింతూరు ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా, సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు. ఈ మేరకు చింతూరు పోలీస్ స్టేషన్ ఎదుట ప్రతిరోజు వాహనాలు తనకి నిర్వహించడమే కాకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ రూపేణ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి చింతూరు ఆర్టీసి బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో వస్తుండగా తనిఖీ నిర్వహిం చారు. తనిఖీలో ఆరు కేజీల గంజాయి పట్టుబడింది. గంజాయి విలువ 30 వేల రూపాయలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. గంజాయితోపాటు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఆశిష్ సర్కార్, జీత్ మండల్ అనే వ్యక్తులను అరెస్ట్ చేశారు. మోటార్ సైకిల్తో పాటు, వారి వద్దనున్న సెల్ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. అరెస్ట్ చేసిన ముద్దాయిలను రంపచోడవరం కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

## పని గంటల పెంపుదల ఉపసంహరించుకోవాలి




**పెద్దాపురం,మేజర్న్యూస్:** పనిగంటల పెంపుదల ఉపసంహరించుకోవాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన పది గంటల పని పెంపుదలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై మాట్లాడి అనంతరం తహశీల్దార్ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, టి.ఎల్.పద్మ, కాలె దేవి, లక్ష్మీ, గునూరు రమణ, డి.కృష్ణ, అప్పన్న, సిరపురపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వం పెంచిన పని గంటల విధానాన్ని ఉపసంహరించుకోవాలి

– సిఐటియు డిమాండ్




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు వున్న 8 గంటల పని విధానాన్ని 10 నుండి 13 గంటలకు పెంచుతూ అలాగే మహిళలతో రాత్రిపూట పని చేయించుకోవచ్చని అసెంబ్లీలో పెట్టిన బిల్లును వ్యతిరేకిస్తూ సిఐటియు రంపచోడవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాజవొమ్మంగిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పెంచిన పని గంటల తీర్మానాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని,కార్మికులకు పని భారాన్ని తగ్గించాలని స్కీం వర్కర్ లు అయిన అంగన్వాడి,ఆశ,మిడ్డే మీల్స్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు కే వెంకటలక్ష్మి,సిహెచ్ కుమారి,భవననిర్మాణ సంఘం మండల నాయకులు ఎస్ వీరబాబు.ఇతర ప్రజా సంఘాల నాయకులు సత్యవతి, మేరీ, మంగ, లక్ష్మీ, రమణ, చినమ్మలు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి వరకు తెర వెనుక...నేడు తెర పైకి

- పట్టు వస్త్రాల సమర్పణలో ప్రధాన పాత్ర
- పిఠాపురంలో రాజకీయ వ్యూహం మార్చిన పవన్ కళ్యాణ్
- నేడో...రేపో ఆపదవి కూడా ఖాయమంటున్న అనుచరులు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేనలో చేరి రాజకీయ చతురతను ప్రదర్శిస్తున్నారా...? అంటే అవుననే సమాధానం వినిపిస్తు ంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో... జనసేన పార్టీలో చేరిన పెండెం దొరబాబు ఇప్పటివరకు చాలా సైలెంట్‌గా తెరవెనకే ఉండిపోయారు.పిఠాపురం నియోజకవర్గంలో పరిపాలనా సౌలభ్యం కొరకు పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన ఫైవ్ మాన్ కమిటీ అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి అనడంలో సందేహం లేదు. జనసేనలో చేరినా...చాలా కాలం వరకు తెరవెనకే ఉండి మౌనం పాటించి... ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగ యాక్షేత్రంలో అమ్మవారికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంపిన పట్టు వస్త్రాలను సమర్పించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే దొరబాబు ప్రస్థానం ఆయన రాజకీయ చతురతకు అద్దం పడుతుంది. కూటమి ప్రభుత్వంలో కీలక నాయకులను పక్కనపెట్టి... ఏకంగా పవన్ కళ్యాణ్ తరపున జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్‌తో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జనసేన పార్టీలో దొరబాబు రాజకీయ భవిష్యత్తుకు పునాదిగా అభివర్ణించవచ్చు. ఈ పరిణామాలు చూస్తుంటే పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేసి, స్థానిక ఎన్నికల సమయానికి మరింత బలపడేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యూహం మార్చారా...? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతు న్నాయి. పెండెం దొరబాబు చేరికను మొదట్లో జనసైనికులు వ్యతిరేకించినా... ఇప్పుడు తమ భవిష్యత్తు స్థానిక నాయకుడిగా కనిపిస్తున్నా రన్న వాదనలు జనసైనికుల నుండే బలంగా వినిపిస్తున్నాయి. రానున్న స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికల్లో... పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు పవన్ కళ్యాణ్ ఇప్పటి నుండే... వ్యూహం రచిస్తున్నారని, ఆ వ్యూహంలో భాగంగానే పిఠాపురం నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన దొరబాబును తెర పైకి తీసుకువచ్చి... ముందుకు వెళ్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి.జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో...నేడో రేపో...ఆపదవి కూడా పెండెం దొరబాబు చేపట్టబోతున్నారని అనుచర గణం చెబుతుంది. ఒకవేళ అదే జరిగితే... పిఠాపురంలో రాజకీయ పరిణామాలు అనూహ్య మలుపులు తిరగడం ఖాయంగా కనిపిస్తుంది. ఫైవ్ మాన్ కమిటీలో నియమించబడిన దొరబాబు ఇప్పటికే పలు గ్రామాల్లో నియమింపబడిన కమిటీల్లో కీలకపాత్ర పోషించారు. పిఠాపురం నియోజవర్గంలో జనసేన మరింత బలపడేందుకు ఈ వ్యూహమే సరైన మార్గమని జనసేన అధినేత భావిస్తున్నట్టు తెలుస్తుంది.

# కానూరు అగ్రహారంలో మహిళలకు వైద్య పరీక్షలు

**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్స్ కె.హేమరాజు మరియు పి.తేజశ్రీ ఆధ్వర్యంలో 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు "స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ "కార్యక్రమంలో భాగంగా 23 సెప్టెంబర్ మంగళవారం కానూరు అగ్రహారం గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మం ముఖ్య ఉద్దేశ్యం స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది తద్వారా గ్రామం రాష్ట్రం ఆరోగ్యాకరంగా ఉంటుంది అని మరియు ఈ కార్యక్రమంలో క్యాన్సర్ లక్షణాలు గురించి వివరించి మరియు బి పి, షుగర్ పరీక్షలు నిర్వహించడం వారికీ మందులు అందించటం జరుగుతుంది.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిదులు గ్రామ సర్పంచ్ శ్రీ దాసం వెంకన్న గారు మరియు గ్రామ యమ్పిటిసి హరిదాసు సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి కుమారి పి. గౌరీ ప్రియా, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు హనుమంతు సుబ్రహ్మణ్యం, దాసం బాపన్న నాయుడు, గ్రామ జనసేన అధ్యక్షులు దాసం మాణిక్యం, సాదా వెంకటేష్, హనుమంతు నాగేశ్వరావు, సంగీత శ్రీనివాసు, గ్రామ బిజెపి అధ్యక్షులు దాసం సూర్యనారాయణ, గ్రామ పంచాయతీ సభ్యులు గుండాల ఆదినారాయణ, ఆండ్ర్నా ఆదినారాయణ, దొండపాటి అజేష్, యెలుబంటి సతీష్, కర్సినపు సూర్యారావు, పిల్లి సత్యనారాయణ, గ్రామ కూటమి నాయకులు గ్రామప్రజలు పాల్గొన్నారు. వైద్యాధికారి డాక్టర్ పి.తేజశ్రీ వైద్య పరీక్షలు చేసి క్యాన్సర్ గురించి వివరించి



అవగాహన కలిగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కానూరు పిహెచ్సి సిబ్బంది సి హెచ్ ఓ కే. జయమణి, యమ్పిహెచ్ఈ ఓ యమ్ రాజా మోహన్, కె వి నాగేశ్వర రావు, సిబ్బంది ఏయన్ యమ్ యమ్. ప్రశాంతి, యమ్ యల్హెచ్పి పి. స్నేహ,హెల్త్ అసిస్టెంట్ జి. యన్. దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ప్రతీ పదిహేను రోజులకు ఒకసారి 104 సంచార వాహనము ద్వారా వచ్చి ఆయా గ్రామాలలో సంచార చికిత్స ప్రోగ్రాంలో అందించే వైద్య సేవలను వీలైనంత ఎక్కువమంది గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కొరరారు మరియు అంగన్వాడీ సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంఎన్ఆర్ కళాశాల విద్యార్థులు ఎంపిక







**పెదపూడి, మేజర్ న్యూస్ :** మండలంలోని, జి.మామిడాడ గ్రామంలో బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్-19 పోటీల్లో అనపర్తి ఎం.ఎన్.ఆర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి తెలిపారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో సతీష్ రెడ్డి మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి నల్లమిల్లి దొర వెంకటకృష్ణారెడ్డి, సిఇసి విద్యార్థి కె.రాజు, వాలీబాల్ విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి కె.శ్రీనివాస్ కుమార్ అండర్-19 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని అప్పుడే విద్యార్థులు మానసికంగా ఉత్సాహంగా ఉంటారని ప్రిన్సిపాల్ అన్నారు క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి, సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ టి.రామభద్రారెడ్డి, ఎన్.నవీన్, పిఈటి కిరణ్, అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందించారు.

## సామర్లకోటలో కుప్పకూలిన ఇల్లు



**సామార్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట పట్టణ పరిధి 13వ వార్డు బలుసుల పేటలో ఒక ఇల్లు కుప్పకూలగా, అందులో నివాసం ఉంటున్న మూడు కుటుంబాల సభ్యులు త్రుటిలో పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డారు. ఇటీవల సంభవించిన భారీ వర్షాలకు ఇల్లు కూలినట్లు బాధి తులు తెలిపారు. ఇల్లు కూలిపోవడంతో దిక్కు తోచని పరిస్థితి నెలకొందని మూడు కుటుంబాలకు చెందిన ఎడ్ల కోటయ్య, ఎడ్ల నూకమణి, ఎడ్ల శ్రీనివాసరావు తెలిపారు. ప్రమాద స్థలాన్ని వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు పరిశీలించారు. రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## మా గ్రామంలో దేవాలయాలను పునర్నిర్మించిన దేవీపుత్రుడు బెజవాడ

- కాళ్ళ వెంకన్న
- పాదాలమ్మ గుడి వద్ద భవానిలకు బిక్ష కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బెజవాడ
- బెజవాడకి పార్టీలతో పనిలేదు ప్రజాసేవే ముఖ్యం : బెజవాడ ఫాలోవర్స్



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మా తిమ్మాపురం గ్రామంలో ఉన్నటువంటి అన్ని దేవాలయాలను పునర్మించి వాటిని అభివృద్ధి చేసిన ఘనత దేవి పుత్రుడు సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ అని తిమ్మాపురం పాదాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ళ వెంకన్న కొనియాడారు. స్థానిక తిమ్మాపురం గ్రామంలో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని భవాని భక్తులకు తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ ఫాలోవర్స్ ఆధ్వర్యంలో గ్రామ దేవత పాదాలమ్మ తల్లి గుడి వద్ద భవాని భక్తులకు 11 రోజులపాటు బిక్ష ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ బెజవాడ సత్యనారా యణ పాల్గొని పాదాలమ్మ తల్లిని దర్శించుకుని, భవానిలకు బిక్ష కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడి కమిటీ చైర్మన్ కాళ్ళ వెంకన్న మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా మా గ్రామంలో అభివృద్ధి నడిపిస్తూ అహర్నిశలు ఏ కష్టం వచ్చినా శ్రమిస్తూ నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా అన్ని కార్యక్రమంలోని పాల్గొంటారని, బెజవాడ అనే వ్యక్తికి పార్టీతో పనిలేదని, పిలిస్తే పలికే వ్యక్తి బెజవాడ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు కంది కొండ ప్రకాష్, బొజ్జ రాంబాబు, బెజవాడ భాస్కర రావు, వాకాడ తాతీలు, బెజవాడ ఫాలోవర్స్ గొల్లగోట వెంకటేశ్వరరావు, ఎలిగంటి సుబ్రహ్మణ్యం, భవానీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి పంచాయతీకి చెంది విద్యానగర్‌లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి చక్రధర్ ఆధ్వర్యంలో వరి పంట పొలాలు పరిశీలి ంచారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చక్రధర్ మాట్లాడూతు ప్రస్తుత పరిస్తితులో వరిలో (షేత్ బ్లైట్)వరి పొడ తెగులు అనేది వ్యాప్తి చెందుతుందని ఇది ముఖ్యంగా అధిక నత్రజని వాడకం వల్ల జరుగుతుంధని, వ్యాధి లక్షణాలు చూస్తే ఆకు తొడుగులపై గోధుమ రంగు అంచులతో అండాకారంగా, ఆకులు మరియు కాండానికి వ్యాపించడం వల్ల మొక్క వంగిపోవడానికి,ధాన్యం సరిగా నిండకపోవడానికి దారితీస్తుందన్నారు.ఈ తెగులు నివారించడానికి ముందు గా పంట పొలాల గట్లు మీధ ఉన్న కలుపు ఇతర మొక్కలు తీసివేసి గట్లు శుభ్రం గా ఉంచుకోవాలని వివరించారు. హెక్సాకోనజోల్ 5% ఈసీ ఏ2ఎంఎల్, లేదా అజోక్సిస్ట్రోబిన్ ఏ1 ఎంఎల్ ఎదో ఒక రసాయనాన్ని ఒక లీటర్ నీటికి కలిపి పిచ్చికారి చేసుకోవాలని తెలియజేశారు.

# పిఠాపురం అభివృద్ధిని ఆధారాలతో చూపిస్తాం...



–బహిరంగ చర్చకు రండి
–పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు వద్దు
–పిఠాపురం జనసేన నాయకులు బి.ఎన్.రాజు

**పిఠాపురం, మేజర్ న్యూస్** : పిఠాపురం నియోజవర్గంలో జరిగిన అభివృద్ధిని మాటలతో కాదు ఆధారాలతో సహా చూపిస్తామని, బహిరంగ చర్చకు రావాలని, తమ అధినేత పవన్ కళ్యాణ్ పై, తమ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పిఠాపురం జనసేన నాయకులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బి ఎన్ రాజు అన్నారు. బి ఐశ్వర్య అనే మహిళ సోషల్ మీడియా వేదికగా... తమ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బి ఎన్ రాజు మీడియాతో మాట్లాడుతూ... మా అధినేత పవన్ కళ్యాణ్ గారికి మహిళల పట్ల ఎనలేని గౌరవం ఉందని, మహిళలందరూ పవన్ కళ్యాణ్ ను సొంత అన్నగా, ఆపద్బాంధవుడిగా చూస్తారని, మా అధినేత పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తున్న జన సైనికులమైన మేమంతా ఎదుటివారిని గౌరవించి మాట్లాడతామన్నారు. బి. ఐశ్వర్య అమ్మా... మీరు ఒక మహిళ అయి ఉండి మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను, మా ఎంపీ ఉదయ శ్రీనివాస్‌ను ఏక వచనంతో సంబోధిస్తూ... కించపరిచే విధంగా సోషల్ మీడియా వేదికగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. మా నాయకులను మీరు కించపరిచే విధంగా మాట్లాడడం మమ్ములను ఆవేదనకు గురిచేసిందని, అందుకే మీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరడం జరిగిందని, అదే సందర్భంలో... పిఠాపురం నియోజవర్గ అభివృద్ధిని చూసి మాట్లాడాలని మిమ్ములను మీడియా ముఖంగా మర్యాద పూర్వకంగా కోరటం జరిగిందన్నారు. కానీ మీరు ఆ గౌరవాన్ని నిలబెట్టుకోలేదని, మరొక వీడియోను విడుదల చేస్తూ మా నాయకులను ఏక వచనంతో సంబోధిస్తూ మరొకసారి నోరు పారేసుకోవడం సమంజసంగా లేదన్నారు.

మీరు విడుదల చేసిన వీడియో గురించి మాకు తెలియనిది కాదని, పాత వీడియోలన్నీ తీసుకొచ్చి మార్ఫింగ్ చేసి బురద జల్లే ప్రయత్నం చేసినట్లు ఆ వీడియోలో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 13 నెలల కాలంలోనే పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో సుమారు 308 కోట్ల రూపాయల పైచిలుకు నిధులతో నియోజకవర్గంలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని, ఇలా వీడియోలు విడుదల చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేసినంత మాత్రాన మా నాయకులు విలువ ఏమీ తగ్గిపోదని, గుర్తించుకోవాలన్నారు. ఎక్కడో ఉండి వీడియోలు విడుదల చేయడం కాదని, మీకు సవాల్ విసురుతున్నామని, నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకి రావాలని ఆహ్వానిస్తున్నామని, నోటి మాటతో మీరు బురద జల్లడం కాదు... మీరు బహిరంగ చర్చకు వస్తే ఆధారాలతో సహా చూపిస్తామని సవాల్ విసిరారు.

# బాల్యవివాహాల నివారణకు అవగాహన




**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్** : బాల్యవివాహాల నివారణ, మాదకద్రవ్యాల ప్రభావం, న్యాయపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయం, ధవళేశ్వరం నందు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, బాల్య వివాహాలు సమాజానికి కలిగే హానులు, చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం, కలిగిఉండటం, సరఫరా, తయారీ, కొనుగోలు, విక్రయం అన్నీ క్రిమినల్ నేరాలు అన్నారు. ఇటువంటి వాటిలో పట్టుబడితే భవిష్యత్తు దెబ్బతింటుందని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల బారిన పడిన వారు స్వచ్ఛందంగా సహాయం కోరితే వారిపై ఎటువంటి నేర విచారణ ఉండదన్నారు. వారికి ఉచిత వైద్య సహాయం అందించబడుతుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ "నల్సా మాదకద్రవ్యాల బాధితులకు న్యాయ సేవలు మరియు మాదకద్రవ్యాల నిషేధం, 2025" పథకం కింద అందిస్తున్న సేవలు, అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ స్త్రీ సంక్షేమ అధికారి టి. శ్రీదేవి, సూపర్వైజర్ లు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, పారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లిశాలలో 525 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట, మేజర్ న్యూస్** : రాష్ట్ర అసెంబ్లీలో మంగళవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రివర్యులు పాజిబిలిటీ ఉందో లేదో అన్నది పరిశీలిస్తామని అన్నారని దీనిపై ఈ సభకు గౌరవమత్రికి విన్నవించుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాలుగోసారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈ మధ్యనే సభను కూడా నిర్వహించుకున్నామని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలోనూ ఒక పారిశ్రామికవేత్త, ఒక వ్యవసాయదారుడు, ఒక సర్వీస్ మాన్ ఉండాలనుకున్నారో ఆ ఆలోచనకు అనుగుణంగా మా ప్రాంత జగ్గంపేట నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉన్న ప్రాంతం జాతీయ రహదారికి 12 కిలోమీటర్ల దూరంలో, కాకినాడ పోర్ట్ కి 50 కిలోమీటర్ల దూరంలో, విమానాశ్రయానికి 31 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామం లో గల 525 ఎకరాలు స్థలాన్ని ఇండస్ట్రియల్ పార్కుకి కేటాయించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ముఖ్యంగా జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో 42 పెంకు పరిశ్రమలు ఉండేవని వాటి ద్వారా 4,000 మంది పైబడి ప్రత్యక్షంగాను 1500 మందికి పైబడి పరోక్షంగాను జీవనోపాధి పొందే వారిని మారుతున్న కాలానికి అనుగుణంగా స్లాబ్ సిస్టం రావడంతో పెంకు పరిశ్రమలు మూతపడ్డాయని అన్నారు. వ్యవసాయ ఆధార ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గంలో ఇప్పుడు దేవి ఫిషర్స్ రొయ్యల ఫ్యాక్టరీ తప్ప మరొక పరిశ్రమ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ నికి ఒక ఇండస్ట్రియల్ పార్కు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆ మీలో భాగంగా 525 ఎకరాలను ఇండస్ట్రియల్ పార్క్ కేటాయించి ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని దీనికి మంత్రి వర్యులు పాజిబిలిటీఇచ్చి ఆమోదించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో అన్నారు.

## కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ వర్క్ షాప్



**రాజానగరం, మేజర్ న్యూస్** : ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "డెవలప్మెంట్ ఆఫ్ ఏఐ అసిస్టెడ్ స్మార్ట్ రేడియో వైర్‌లెస్ 5+ అండ్ బియాండ్ నెట్ వర్క్స్" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. మంగళవారం యూనివర్సిటీ సెమినార్ హాల్లో నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్ గా ఎన్ ఐ టి ఆంధ్రప్రదేశ్ ఇ.సి.ఇ. విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డా. జి. కిరణ్ కుమార్ హాజరై నేటి ఆధునిక కాలంలో సాంకేతిక పరిజ్ఞానం నిరంతర ప్రవాహ శీలంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేటి టెక్నాలజీ పై విద్యార్థులు పట్టు సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ప్రాథమిక రేడియో సాంకేతికత నుండి నేటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానం వరకు విప్లవాత్మక మార్పులు జరిగాయని చెప్పారు. ప్రిన్సిపల్ డా పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నెట్వర్క్ పరిణామక్రమం, నెట్వర్క్ లోని సమస్యలను అధిగమించే విధానాలు మరియు వేగవంతంగా డేటాను ట్రాన్స్ఫర్ చేయడానికి నెట్వర్క్ పాత్ర ఏ విధంగా ఉంటుందని అంశాలను తెలియజేశారు. చక్కని వర్క్ షాప్ నిర్వహణకు సహకరించిన వీసీ ఆచార్య ప్రసన్న శ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పి వెంకటరత్నం, కోకన్వీనర్లు బి. సుధాకిరణ్, ఎ. విజయ దుర్గ, బి. కృష్ణ, ఎన్. సంతోషి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలపై సమీక్ష సమావేశం



**కొత్తపేట, మేజర్ న్యూస్** : దసరా ఉత్సవాలపై డివిజన్ స్థాయిలో ఆర్డీవో పి.శ్రీకర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో దసరా ఉత్సవ కమిటీలతో స్థానిక అధికారులు మాట్లాడాలని సూచించారు.నిమజ్జనం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించాలని అధికారులను సూచించారు.ఇటీవలే ఏర్పడుతున్న ఫ్లెక్సీల వివాదాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశం లో డివిజన్ స్థాయిలో పనిచేస్తున్న తహశీల్దార్ లు,రావులపాలెం రూరల్ సి.ఐ విద్యాసాగర్,గన్నవరం సి.ఐ భీమరాజు, కొత్తపేట,రావులపాలెం ఎస్సైలు సురేంద్ర,చంటి,విద్యుత్ శాఖ ఏ.ఈ. రామకృష్ణ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లేఔట్లను సందర్శించిన పిడి



**పెరవలి, మేజర్ న్యూస్** : తూర్పు గోదావరి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి సెప్టెంబర్ 23వ తేదీ మంగళవారం పెరవలి మండలంలోని పలు గ్రామలలోని హౌసింగ్ లేఔట్ లోని ఇళ్లను,ఇంటి నిర్మాణ పనుల ప్రగతిని మరియు లేఔట్ నందు గల మౌలిక సదుపాయాలను సందర్శించారు. ప్రభుత్వం వారు అదనంగా ఇచ్చిన అడిషనల్ ఫైనాన్స్ అసిస్టెంట్ బీసీ ఎస్సీ లకు 50,000 మరియు ఎస్టి లకు 75,000 ఇచ్చే లబ్ధిదారులను కలిసి వారిని ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి నాతి బుజ్జి హౌసింగ్ డిఈఈ టీ. శేఖర్ బాబు, హౌసింగ్ ఏఈ వి. సతీష్ కుమార్ ఇతర సచివాలయ ఉద్యోగులు పాల్గొనారు.

# మెప్మా ఆధ్వర్యంలో... లోక్ కళ్యాణ్ లోన్ మేళా



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : మెప్మా సిఎంఎం కె. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో... స్థానిక రథాలపేట అంబేద్కర్ భవనం నందు వీధి వ్యాపారస్తులకు లోక్ కళ్యాణ్ లోన్‌మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ప్రియంం వద ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... లోక్ కళ్యాణ్ మేళ 2.0 కార్యక్రమము ఈ నెల అనగా సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తారీఖు వరకు ప్రతి యు ఎల్ బి లో జరుగుతాయన్నారు. వీధి వ్యాపారస్తులులకు మొదటి విడతగా 15000/బి రెండో విడతగా 25000/బి మూడో విడతగా 50,000/బి రుణాలు పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ ట్రాన్సాక్షన్స్ ఫోన్ పే ,గూగుల్ పే,పేటిఎమ్ ట్రాన్సాక్షన్స వలన ప్రతినెల 100/బి రూపాయల పైన క్యాష్ బ్యాక్ వస్తుందని, బ్యాంక్ నుండి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే బ్యాంకు వారు మన ముందుకే వచ్చి రుణాలు మంజూరు చేస్తారని, ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వారు 2029 వరకు పొడిగించినట్లు తెలిపారు. పిఠాపురం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సతీష్ మాట్లాడుతూ... ఇశ్రమ్ గురించి మరియు శ్రమ యోగి మందాన యొక్క ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లు పాల్గొని పీఎం స్వనిధి, ముద్ర, పిఎం ఈజీపి, పీఎంఎఫ్ఎమ్ఈ లోన్లు గురించి వివరించారు.

పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగు డాక్ పే కార్డు, అకౌంట్స్ ఓపెనింగు ఇన్సూరెన్స్ ల వలన ఉపయోగాలను పోస్టల్ డిపార్ట్మెంట్ మేనేజర్ రాజ్ కుమార్ వివరించారు. ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్లు ఆర్బిఐ వారి ద్వారా పిఎంఎస్‌బి వై,పిఎంజెజెబివై, అటల్ పెన్షన్ వలన ఉపయోగాలు తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ ఆఫీసు వారు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ వలన ఉపయోగాలు మరియు వాడిన చెత్తను డస్ట్ బిన్స్ ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వీధి వ్యాపారస్తులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పొంచి ఉన్న విద్యుత్ ముప్పు



-ప్రజలు ఆందోళన

**సామర్లకోట,మేజర్‌న్యూస్** : సామర్లకోట బలుసు పేటలో విద్యుత్ స్తంభం పై చెట్టుకొమ్మ పడిపోవడంతో విద్యుత్ స్తంభం ఒక పక్కకి వాలిపోయింది. ఏ క్షణమైన స్తంభం పడిపోయే విధముగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల వర్షాలకు ఈ పరిస్థితి ఏర్పడింది. చినుకులు పడినప్పుడు విద్యుత్తు నిప్పులు వస్తున్నాయని, చెట్టుకు కరెంటు వచ్చే ప్రమాదం ఏర్పడిందని స్థానికులు తెలిపారు. గత మూడు రోజులుగా అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోతున్నారు. పెద్ద ప్రమాదం సంభవించక ముందే విద్యుత్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

-శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్



**పెరవలి,మేజర్‌న్యూస్**: రాజమహేంద్ర వరం గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో 77 కీలక టెక్నికల్ పోస్టుల కోసం నవంబర్ 2023లో నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసిన పోస్టులను రద్దు చేశారని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ఆరోపించారు. సెప్టెంబర్ 23వ తేదీ మేజర్ న్యూస్‌తో శాసనమండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ మాట్లాడుతూ ఇదే విషయంపై ఏప్రిల్ 24 వ తేదీన తిరిగి నోటిఫికేషన్ విడుదల చేసి జూన్ 16వ తేదీ లోపు నియామకాలు చేస్తామని చెప్పి తిరిగి ఆ నోటిఫికేషన్ ను రద్దు చేశారని ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ ఆరోపించారు. రాజమహేంద్రవరం మెడికల్ కాలేజ్ కు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ప్రతిరోజు 1600 నుండి 2000 మంది వరకు ఓపెన్ పేషెంట్లు వస్తుంటారని సిబ్బంది కొరత కారణంగా ఓపి నమోదు వద్దే కాకుండా అన్ని దశల్లోనూ రోగులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉంచిన 77 టెక్నికల్ పోస్టులను భర్తీ చేసి తద్వారా పేదలకు మెరుగైన వైద్యం సకాలంలో అందించాలని ఆయన కోరారు.

# సౌత్ ఇండియా కరాటే పోటీల్లో తూర్పుకు మొదటి ఓవరాల్ ఛాంపియన్ షిప్...!



**సామర్లకోట, మేజర్ న్యూస్** : ఈనెల 21వ తేదీ ఆదివారం విశాఖపట్నంలో జరిగిన సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభను కనపరచి ఓవరాల్ మొదటి చాంపియన్ షిప్ ను కైవశం చేసుకున్నారు. ఈ మేరకు విజేతలైన విద్యార్థులను అభినండించే కార్యక్రమం సామర్లకోట లయన్స్ క్లబ్ భవనంలో మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ నాయకులు, సామర్లకోట కోచ్ డి శంకర రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు, కార్యదర్శి బడుగు సీతారామ రాజు (బాబీ) కోశాధికారి ఏలేటి రమేష్, జిల్లా చైర్మన్ చిత్తులూరి వీర్రాజు (రాజా) లు ముఖ్య అతిధులుగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు దశాబ్ద కాలంగా కరాటే కోచ్ శంకర్ శిక్షణలో వందలాది మంది ఆత్మరక్షణ విద్యను అభ్యశించడంతో పాటు జాతీయ స్థాయిలోనూ రాణించి సామర్లకోట, కాకినాడ పట్టణాలకు ఎంతో గుర్తింపు తీసుకు వచ్చారన్నారు. ఏ ప్రయోజనం ఆశించకుండా విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్న కోచ్ శంకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట, కాకినాడ, రాజమండ్రి ప్రాంతాలనుంచి 102 మంది విద్యార్థులను టోర్నమెంట్ కు తీసుకెళ్లాగా 46 మంది విద్యార్థులు పతకాలు సాధించినట్టు చెప్పారు. కరాటే స్పారింగ్, కటా విభాగాల్లో 7గురు బంగారు పతకాలు, 11మంది వెండి పతకాలు, 28 మంది రజిత పతకాలు సాధించడంతో పాటు ఓవరాల్ మొదటి చాంపియన్ షిప్ ట్రోఫీ ని కూడా సాధించారన్నారు. వీరిలో సామర్లకోట విద్యార్థులు 20 మంది ఉన్నట్టు ఆయన తెలిపారు. కాగా ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులకు లయన్స్ నాయకులు పతకాలు, ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. అలాగే విద్యార్థుల విజయానికి కారకులైన కోచ్ శంకర్‌ను లయన్స్ నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలోకాకినాడ, రాజమండ్రి కోచ్ లు ఎం ప్రసన్న కుమార్, కె భద్రి, కె జానకిరామ్, లయన్స్ నాయకులు మేకా శ్రీనివాసరావు, గుండు శంకర్రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్‌తో అవగాహనా ఒప్పందం



**గండేపల్లి, మేజర్ న్యూస్** : ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్‌తో అవగాహన ఒప్పందం (ఎం ఓ యు ) కుదుర్చుకుని, గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్ (ఎలైట్ టయర్)గా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్‌లోని తొలి యూనివర్సిటీగా ఆదిత్య నిలిచింది అని ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ భాగస్వామ్యంతో ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసింది. అని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్లు అకడమిక్ ప్రోగ్రామ్‌లు మరియు అండర్‌గ్రాడ్యుయేట్ పాఠ్యక్రమాల్లో భాగం కానుండగా, విద్యార్థులకు ఇండస్ట్రీ-లింక్డ్ ప్రాజెక్టులు, ఇంటర్న్షిప్‌లు మరియు పరిశోధనా సహకారాలు వంటి అవకాశాలు కల్పించబడతాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా, గూగుల్ క్లౌడ్, రీజినల్ హెడ్ శ్రీ సిద్ధార్థ దల్వాడి, ముఖ్య అతిథిగా, మరియు హెనోటిక్ గ్రూప్, వ్యవస్థాపకుడు & సీఈవో , బి. మల్లేశం, గౌరవ అతిథిగా పాల్గొన్నారు. “విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీకి తగినట్లుగా మరియు పరిశ్రమలకు సిద్ధం చేయడంపై దృష్టి సారించబడింది” అని తెలిపారు. వైస్-చాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎలైట్ డిజిటల్ క్యాంపస్ ద్వారా ఏఐ ఆధారిత విద్యా వాతావరణం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు. గూగుల్ క్లౌడ్‌కి చెందిన ప్రతినిధి బృందంతో పాటు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, డా. ఎస్. రమా శ్రీ (ప్రో వైస్-చాన్సలర్, అకడమిక్స్), డా. ఎ. రమేష్ (ప్రో వైస్-చాన్సలర్, ఇంజనీరింగ్ & సైన్సెస్), డా. రవి థంగజాం (ప్రో వైస్-చాన్సలర్, (స్ట్రాటజీ & పార్ట్‌నర్‌షిప్స్) మరియు డా. జి. సురేష్ (రిజిస్ట్రార్) హాజరయ్యారు.. ఈ కార్యక్రమం కో.ఆర్డినేటర్ గా ఐ.టి. విభాగం అధిపతి డా. ఎం. రాజబాబు వ్యవహరించారు.

# పరిసరాల పరిశుభ్రతకు సహకరించండి



**సామర్లకోట, మేజర్ న్యూస్** : రైల్వే ప్రాంగణాలు, రైల్వేలో పరిశుభ్రతకు సహకరించాలని శ్రమనుకుంటా రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ కోరారు. స్వచ్ఛత మహెూత్సవాల భాగంగా వ్యర్థాలు నుండి వర్మి కంపోస్ట్ తయారీ, మొక్కల పెంపకం వంటి అనేక విధానాలు అవలంబించవచ్చునని స్టేషన్ రమేష్ వివరించారు. మొక్కల ప్రదర్శన చేశారు. రైల్వే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు





**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ కేంద్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దేవి ఆలయాల వద్ద సర్వం సిద్ధం చేసారు. దసరా సందర్భంగా స్థానిక స్టేట్ బ్యాంక్ వద్ద మాతృశ్రీ దుర్గా మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభించారు. అలాగే స్థానిక మెయిన్ రోడ్డు సంత మార్కెట్ దేవి గుడి సెంటర్ లో మాతృశ్రీ కనక దుర్గామాత ఆలయ కమిటీవారి ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. దసరా సందర్భంగా దేవి దుర్గామాత ఆలయాలను విద్యుత్ దీపాలంకరణతో సిద్ధం చేసారు. ఆలయ అర్చకులు శ్రీ లింగాల సీతారామాంజనేయ ప్రసన్న కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో భక్తులు, మాజీ శాసన సభ్యులు సీతంశెట్టి వేంకటేశ్వరరావు, రంపచోడవరం హెచ్.డి.పి.పి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.